క్లుప్తంగా

డబ్బు ఉన్నవారికే పదవులిస్తారా?

● టీడీపీ సీనియర్ నేత సుంకయ్య


మాట్లాడుతున్న సవర సుంకయ్య

మెళియాపుట్టి: డబ్బు ఉన్నవారికే పదవులు ఇస్తే ఎలా అని టీడీపీ పెద్దలను ఆ పార్టీ సీనియర్ (గిరిజన) నేత సవర సుంకయ్య ప్రశ్నించారు. రాయికోల గ్రామంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. పాతపట్నం ఏఎంసీ చైర్మన్ పదవిని పార్టీ కోసం కష్టపడిన వారికి ఇవ్వాలన్నారు. చదువుకున్న యువతకు అవకావం కల్పిస్తామని పార్టీ పెద్దలు చెప్పారన్నారు. గిరిజనులకు తగిన న్యాయం చేస్తారనే నమ్మకంతోనే ఎమ్మెల్యే మామిడి గోవిందరావును గెలిపించుకున్నామన్నారు. పాతపట్నం ఏఎంసీ చైర్మన్ పదవి గిరిజన మహిళకు అవకాశం వచ్చిందని, అర్హులకు అవకాశం కల్పించి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని కోరారు. నామినేటెడ్ పదవుల్లో యువతకు అవకాశం కల్పించాలన్నారు. గిరిజన నేతలు పాల్గొన్నారు.

పాఠశాలకు తాళం

● విద్యార్థులు, తల్లిదండ్రుల ఆందోళన


పాఠశాల వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

మెళియాపుట్టి: మర్రిపాడు–సి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులను పక్క గ్రామానికి తరలిస్తారని తెలిసి విద్యార్థుల తల్లిదండ్రులు శనివారం ఆందోళనకు దిగారు. ఈ పాఠశాలలో 1 నుంచి 5వ తరగతి వరకు 16 మంది విద్యార్థులు చదువుతున్నారు. రానున్న విద్యా సంవత్సరానికి 3 నుంచి 5వ తరగతి విద్యార్థులను జలకలింగపురం పాఠశాలకు తరలిస్తామని విద్యాశాఖ అధికారులు తెలియజేయడంతో ఉపాధ్యాయుడు ఇదే విషయాన్ని తల్లిదండ్రుల దృష్టిలో పెట్టి ఆమోదించాలని కోరారు. దానికి వారు అంగీకారం తెలపకుండా.. శనివారం పాఠశాలకు తాళాలు వేసి విద్యార్థులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఎంఈఓలు పద్మనాభరావు, దేవేంద్రరావు పాఠశాలకు వెళ్లి సర్దిచెప్పినా తల్లిదండ్రులు వినలేదు. తమ పిల్లలు తమ ఊరిలోనే ఉండాలని పట్టుబట్టారు. ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్యదృష్టికి ఎంఈఓలు తీసుకెళ్లారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చేరండి

జలుమూరు: ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు మంచి క్రమ శిక్షణతోపాటు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని లింగాలవలస ఉన్నత పాఠశాల హెచ్ఎం ఉంగటి అప్పల సూర్యనారాయణ అన్నారు. శనివారం లింగాలవలస గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. టెక్కలిపాడు ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం తర్ర లక్ష్మణరావు క్యాంపెయిన్‌ను నిర్వహించారు. ఉపాధ్యాయులు బమ్మిడి శ్రీనివాసరావు, జల్లు రమణ మూర్తి, డి.కాత్యాయిని, విశ్వనాథం పాల్గొన్నారు.

కల్యాణం.. కమనీయం


కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు

సారవకోట: మండలంలోని కిన్నెరవాడ గ్రామంలో గల ఉమాకాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో శనివారం శివపార్వతుల కల్యాణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ 12వ వార్షికోత్సవం పురస్కరించుకుని ఆలయ ధర్మకర్తలు చల్ల రాఘవరావు, జనార్దనరావు, గౌరినాయుడు, సింహాచలం, కుమార స్వామి దంపతులు ఆలయ ప్రాంగణంలో స్వామి వారికి పూజలు చేశారు. మధ్యాహ్నం అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సనాతన ధర్మాన్ని పరిరక్షించాలి

పొందూరు: సనాతన ధర్మాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని హిందూ ధర్మ ప్రచారకులు రాధామనోహర్‌దాస్ కోరారు. లైదాం శ్రీరామధామంలో శనివారం ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక మహాసభలో ప్రవచనాలు చెప్పారు. శ్రీరాముడు ఆదర్శ పురుషుడని, ఆయన సూచించిన బాటలోనే నడవాలన్నారు. ధర్మాన్ని కాపాడితే అది మనల్ని సంరక్షిస్తుందని అన్నారు. అనంతరం మహా నారాయణ సేవ నిర్వహించారు. లైదాం శివానంద ఆశ్రమం వ్యవస్థాపక ప్రతినిధి గొర్లె అనంతరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సర్వే వేగవంతం చేయాలి

నరసన్నపేట: స్వయం శక్తి సంఘాల్లోని మహిళల్లో క్రెడిట్ ప్లాన్‌తోపాటు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయడానికి నిర్వహిస్తున్న సర్వే వేగవంతం చేయాలని డీఆర్‌డీఏ పీడీ కిరణ్ కుమార్ అన్నారు. నరసన్నపేటలో జరుగుతున్న సర్వేపై వలంటీర్లు, ఇతర సిబ్బందితో శనివారం సమీక్ష చేశారు. సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్వయం శక్తి సంఘాలకు లింకేజీ లోన్లు ఇవ్వాలంటే ఈ క్రెడిట్ ప్లాన్ సర్వే ప్రధానమన్నారు. మండలంలో స్వయం శక్తి సంఘాల పనితీరును పరిశీలించారు.

సత్తా చాటారు

నరసన్నపేట:

ఇంటర్మీడియెట్ ఫలితాల్లో నరసన్నపేట ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు సత్తా చాటారు. సీనియర్, జూనియర్ ఇంటర్‌లో మంచి మార్కులు సాధించి శభాష్ అనిపించుకున్నారు. నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల, తామరాపల్లి రెసిడెన్సియల్ కళాశాల విద్యార్థులు సత్తాచాటారు. తామరాపల్లి రెసిడెన్సియల్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 88 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం బైపీసీలో అల్లాడ సోనియా 428, ఎంపీసీలో కె.లేశ్య 443 మార్కులతో సత్తాచాటారు. సీనియర్ ఎంపీసీలో ఎల్. దీపిక 967 మార్కులు, బైపీసీలో తోట కృష్ణవేణి 959, కిల్లి లికిత 959 మార్కులతో పాసయ్యారు. ఈ కళాశాలలో 900 మార్కులకు పైబడి 20 మంది విద్యార్థులు సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 60 శాతం ఉత్తీర్ణత నమోదైంది. 181 మందికి 108 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితయ సంవత్సరం ఎంపీసీలో కుమ్మరి రాజేశ్వరి 962, బైపీసీలో కుమ్మరి సావిత్రి 959 మార్కులు సాధించారు. ఎంపీహెచ్‌లో జి.హేమలత 938 మార్కులు, ఏఅండ్‌టీలో వి.రామకృష్ణ 945 మార్కులు, ఈఈటీలో లంక శ్రావణి 952 మార్కులతో పాసయ్యారు. నరసన్నపేటలోని సంపత్‌సాయి జూనియర్ కళాశాలకు చెందిన సీనియర్ ఇంటర్ విద్యార్థులు సత్తాచాటారు. డి.భారతి బైపీసీలో 988 మార్కులు, ఎంపీసీలో తర్ర సరస్వతి 988 మార్కులు సాధించారు. పద్మావతి, జ్ఞానజ్యోతి జూనియర్ కళాశాలల విద్యార్థులు కూడా మంచి మార్కులు సాధించారు.


కె.రాజేశ్వరి (962)


కె.సావిత్రి (959)


డి.భారతి (988)


తర్ర సరస్వతి (988)

కేజీబీవీలో శత శాతం..

సారవకోట:

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కేజీబీవీ పాఠశాలల విద్యార్థులు ఇంటర్మీడియెట్ పరీక్షలలో సత్తా చాటారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 98 మంది విద్యార్థులకు 97 మంది, ప్రథమ సంవత్సరంలో 79 మందికి 74 మంది ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ వి.సుశీల్ కుమార్ తెలిపారు. వీరిలో సికెండ్ ఇయర్ బైపీసీకి చెందిన వి.మౌనిక 960 మార్కులు, బి.లహరి 949 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీకి చెందిన ఆర్.యోగేంద్రరావు 455 మార్కులు, బైపీసీలో పి.గీతారాణి 415 మార్కులు సాధించారు. కేజీబీవీలో ద్వితీయ సంవత్సరంలో 19 మందికి 19 మంది, ప్రథమ సంవత్సరంలో 32 మందికి 31 మంది ఉత్తీర్ణులైనట్లు ఎస్ఓ అరుణానాయుడు తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఎస్.త్రిష 966 మార్కులు, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ఎస్.ఉషాదేవి 458 మార్కులు సాధించారు.


వి.మౌనిక (960)


యోగేంద్రరావు (455)

మోడల్ స్కూల్ విద్యార్థులు మెరిశారు..

జలుమూరు: కరవంజ మోడల్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. మొదటి సంవత్సరం విద్యార్థులు 95 మందికి 90 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 97 మందికి 92 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీలో వి.సంధ్యారాణి 973, జె.మోహన్ విద్యాశ్రీ 954, బైపీసీలో ఎల్.త్రిష 959, కె.కవిత 957 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఎంపీటీసీలో బి.స్వాతి 459 ఎ.ఉమ 458, బి.మహేశ్వరి 456, సీఈసీలో డి.జ్యోత్స 471 మార్కులతో సత్తాచాటారు.


ఎ.ఉమ (458)


బి.మహేశ్వరి (456)


వి.సంధ్యారాణి (973)


డి.జ్యోత్స్న (471)

మట్టిలో మాణిక్యాలు

పాతపట్నం: మండలంలోని ప్రహరాజపాలెంలోని డాక్టర్ బి.ఆర్. అంబెడ్కర్ బాలికల గురుకులంలో ఇంటర్ రెండో సంవత్సరం విద్యార్థులు 59 మందికి 51 మంది, మొదటి సంవత్సరం 68 మందికి 52 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ వి.అర్చన తెలిపారు. రెండో సంవత్సరం బైపీసీలో పెయ్యల శ్రావణి 979 మార్కులు, ఎంపీసీలో మంతన జ్యోత్స్న 968 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో రేగు స్వాతి 450 మార్కులు సాధించింది. ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో రెండో సంవత్సరం బైపీసీలో టి.హరిక 973మార్కులు, శ్రీజ 958, ఎం.హేమలతకు 901, ఎంపీసీలో పి.వెన్నెల 958, డి.ప్రవల్లిక 950 మార్కులు సాధించారు. మహేంద్ర జూనియర్ కళాశాలలో రెండో సంవత్సరం బైపీసీలో రెడ్డి రామకృష్ణ 975, మొదటి సంవత్సరం ఎంపీసీలో కిల్లి పవన్ 463 మార్కులు, ముప్పల గుణశేఖర్ 462 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎం.అంజనేయులు తెలిపారు.


పెయ్యల శ్రావణి (979)


టి.హరిక (973)


రెడ్డి రామకృష్ణ (975)


కిల్లి పవన్ (463)

కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభ

హిరమండలం: కేజీబీవీ విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. ద్వితీయ సంవత్సరంలో 28 మందికి 27 మంది, ప్రథమ సంవత్సరంలో 31 మందికి 21 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో గంటా రేనుఖ 946, ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపీసీలో కె.సంధ్య 399 మార్కులు సాధించినట్లు కేజీబీవీ ప్రత్యేకాధికారి ఎస్.కృష్ణవేణి తెలిపారు.

జూనియర్ కళాశాలలో..

హిరమండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 68 మంది విద్యార్థులకు 33 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరంలో 72 మందికి 21 మంది పాసయ్యారు. ఇంటర్ ద్వితీయ ఎంపీసీలో పి.అభిషేక్ 907, ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో కె.శిరీష 366 మార్కులు సాధించారు.

ద్వితీయ సంవత్సరంలో 80 శాతం ఉత్తీర్ణత..

కొత్తూరు: కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో రెండో సంవత్సంలో 105 మందికి 84 మంది (80 శాతం) ఉత్తీర్ణులయ్యారు. ఒకేషన్‌లో 143 మందికి 104 మంది పాసయ్యారు. రెండో సంవత్సవం బైపీసీ విద్యార్థి కరక అక్షయ 963, ఎంపీసీలో కొమనాపల్లి సరిత 940 మార్కులు సాధించారు. సీఈసీలో లావేటి శ్రవంతి 896, హెచ్ఈసీలో బంతు ఝాన్సీ 772, ఓఏఎస్‌లో కోడూరి శ్రీహరి 950, ఏఅండ్‌టీలో గొర్లె జ్ఞానేశ్వరి 954 మార్క్‌లతో పాసయ్యారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో అగతమూడి గీతిక 447, బైపీసీలో కోటిలింగాల కవిత 398, సీఈసీలో అడపాకల శైలజ 418, హెచ్ఈసీలో బొంతు వాసు 338, ఓఏఎస్‌లో సి.హెచ్.వినయ్‌కుమార్ 424, ఏఅండ్‌టీలో ఆరిక సుస్మిత 446 మార్క్‌లు సాధించారు.

విజయదుందుభి..


విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

హిరమండలం: మండలంలోని శ్రీరామ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో దోమ చాందినీ 959, బైపీసీలో అల్లాడ లికిత కుమారి 936మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో పి.రమ్య 409, బైపీసీలో లావేటి సంధ్య 406 మార్కులతో సత్తాచాటారు. ప్రథమ సంవత్సరంలో 72 శాతం, ద్వితీయ సంవత్సరంలో 83 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల డైరెక్టర్ రెడ్డి గోపాలరావు, ప్రిన్సిపాల్ టి.శాంతారావు తెలిపారు.

50.49 శాతం..

మెళియాపుట్టి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు సత్తా చాటారు. మెళియాపుట్టి గ్రామానికి చెందిన బోను తరుణ్ ద్వితయ సంవత్సరం ఎంపీసీలో 918, సాయి గౌడ్ మొదటి సంవత్సరం ఎంపీటీసీలో 445 మార్కులతో పాసయ్యారు. మొదటి సంవత్సరంతో మొత్తం 123 మందికి 62 మంది ఉత్తీర్ణులయ్యారు (50.40శాతం). రెండో సంవత్సరంలో మొత్తం 93 మందికి 59 మంది (50.04శాతం) ఉత్తీర్ణులయ్యారు.


బోను తరుణ్

ప్రభంజనం..

హిరమండలం: మండలంలోని కల్లటలో గల కార్మిల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ద్వితీయ ఎంపీసీలో ఎస్.నరేంద్ర 976 మార్కులతో కళాశాలలో ప్రథమ స్థానంలో, కె.నాని 975 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. బైపీసీలో కె.గీతారాణి 968 మార్కులతో ప్రథమ, కె.ఝాన్సీ 938 మార్కులతో ద్వితీయ స్థానాల్లో నిలిచారు. ఇంటర్ మెదటి సంవత్సరం ఎంపీసీలో బెవర జ్యోతి 464 మార్కులతో ప్రథమ స్థానం, టి.హర్షిత 459 ద్వితీయ స్థానాల్లో సత్తాచాటారు. బైపీసీలో కె.రోహన్ 428 మార్కులతో ప్రథమ, సందీప్ రూత్ 416 మార్కులతో ద్వితీయ స్థానాల్లో నిలిచారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం ఫౌండర్ డాక్టర్ బిస్వజిత్ పాణి, కోఫౌండర్, చైర్మన్ సంజూ ప్రభాపాణి, డైరెక్టర్ రంజిత్‌కుమార్ పాయక్, ప్రిన్సిపాల్ ఎం.రమేష్ అభినందించారు.


విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల చైర్మన్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు

ప్రజా సమస్యలు గాలికి..

కొత్తూరు: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు కావస్తున్నా.. ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గండివలస ఆనందరావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ అన్నారు. కొత్తూరులో శనివారం విలేకరులతో మాట్లాడారు. వైద్య, విద్యరంగాలపై ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో సరైన వైద్యం, విద్య అందడం లేదన్నారు. సకాలంలో ఫీజురీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో విద్యార్థులు ఉన్నత చదువులకు నోచుకోవడం లేదన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించకపోవడంతో అప్పుల్లో కూరుకుపోతున్నారన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలన్నారు. నిత్యావసరాల ధరలను అదుపుచేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గత ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి సంక్షేమ విప్లవాన్ని తీసుకువచ్చారని గుర్తుచేశారు. ఎంపీటీసీ సభ్యుడు వనుము లక్ష్మీనారాయణ, సర్పంచ్ యర్లంకి ధర్మారావు, మాజీ సర్పంచ్ దూలి అప్పన్న, సాంబ్యాన తమ్మి నాయుడు, ఎం.తిరుపతిరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న గండివలస ఆనందరావు, తదితరులు

భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి


పూజలు చేస్తున్న భక్తులు

నరసన్నపేట: స్థానిక పెద్దపేట ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులు స్వామి వారికి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

పరామర్శ..

బూర్జ: మండలంలోని పలు కుటుంబాలను ఆమదాలవలస నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త చింతాడ రవికుమార్ శనివారం పరామర్శించారు. అల్లెన గ్రామానికి చెందిన టంకాల నారాయణమ్మ, డోల అమ్మన్నమ్మ, డోల సూర్యనారాయణ, మహంతి రాంబాబు ఇటీవల మృతి చెందడంతో ఆయా కుటుంబాలను పరామర్శించారు. కొల్లివలసలో సైరిగాపు శ్రావణి మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. లాభాం గ్రామానికి చెందిన పి.వైకుంఠరావు, తోటవాడ గ్రామానికి చెందిన సూర రము, పాలవలస గ్రామానికి జల్లు జగదీశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతుండటంతో వారిని పరామర్శించి వేగంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో పార్టీ అధ్యక్షుడు ఖండాపు గోవిందరావు, సర్పంచ్ జీడి వేణు, సూర ఆనందరావు, నాయకులు జడ్డు మహేశ్వరరావు, తొత్తడి సురేష్, బొడ్డేపల్లి నాగరాజు, జడ్డు మహేశ్వరరావు, సాకేటి శ్రీనివాసరావు, ఎన్.రామకృష్ణారావు, సీర రమణ, సైరిగాపు శివ, కె.వెంకటరావు, సోషల్ మీడియా కన్వీనర్లు, పలువురు కార్యకర్తలు ఉన్నారు.


తోటవాడలో సూర రమను పరామర్శిస్తున్న చింతాడ రవికుమార్

దళితులపై దాడులు తగవు

మెళియాపుట్టి: దళిత వర్గాలపై జరుగుతున్న దాడులు అన్యాయమని కుల నిర్మూళన పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిస్క కృష్ణయ్య, శ్రీకాకుళం జిల్లా కుల నిర్మూళన పోరాట సమితి అధ్యక్షుడు బెలమర ప్రభాకర్ అన్నారు. శనివారం మండలంలోని సుర్జిని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పూలే జయంతి నుంచి ఏప్రిల్ 14వ తేదీ అంబేడ్కర్ జయంతి వరకు.. జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. కులాల పేరుతో దళితులపై కుట్రలు పన్నుతున్న వారికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. దేశంలో, రాష్ట్రంలో దళితులు, ఆదివాసీలు, దళిత మహిళలపై అత్యాచారాలు, అణచివేతలు పెరిగాయన్నారు. కేఎన్‌పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కోటి రాంబాబు, కార్యవర్గ సభ్యుడు రామారావు, తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీలో పాల్గొన్న కేఎన్‌పీఎస్ ప్రతినిధులు

అదరగొట్టారు..

ఆమదాలవలస: పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు సత్తా చాటారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ప్రథమ సంవత్సరం విద్యార్థులు ఎంపీసీలో జి.మౌనిక 436, బైపీసీలో కె.నక్షత్ర 422, సీఈసీలో వి.వెంకటేష్ 335 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో డి.బాలాజీ 966, బైపీసీలో తాన్ని పూర్ణ 976, హెచ్ఈసీలో పి.వనస 853, సీఈసీలో జి.భవాని 725 మార్కులతో సత్తాచాటారు. ఒకేషనల్ విభాగంలో ఎంపీహెచ్‌డబ్ల్యూలో దామోదర స్వప్న (989) మార్కులు సాధించారు. ఆమదాలవలస కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మొదటి సంవత్సరం ఎంపీసీలో జరుగుల్ల వనజాక్షి 450 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ పి.శిరీష తెలిపారు.

టీఎస్సార్ విద్యార్థుల సత్తా..

ఆమదాలవలస పట్టణంలోని టీఎస్సార్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు సత్తాచాటారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో బి.శ్రవంతి 960, ఎంపీసీలో బగాది రాకేష్ మణికంఠ 953 మార్కులు సాధించారు.


తాన్ని పూర్ణ (976)


దామోదర స్వప్న (989)


బగాది రాకేష్ మణికంఠ (953)


జరుగుల్ల వనజాక్షి (450)

వెంకటసాయి విద్యార్థుల సత్తా..

సరుబుజ్జిలి: స్థానిక వెంకటసాయి జూనియర్ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో వై.రేష్మ 984, సుమశ్రీ 973 మార్కులు, బైపీసీలో టి.మేఘన 981, ఎస్.మోత్య 976, జయశ్రీ 976, ప్రథమ ఎంపీసీలో ఎస్.కావ్య (450), ఉదయశ్రీ (448) మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ బెండి పురుషోత్తమరావు తెలిపారు. సరుబుజ్జిలి మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 52.17 శాతం, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 78.26 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ మాడుగల నాగేంద్ర తెలిపారు. ఎం.జాన్సీ 951, దివాకర్ 950 మార్కులు సాధించారు.


వై.రేష్మ (984)


టి.మేఘన (981)


ఎస్.కావ్య (450)


ఉదయశ్రీ (448)

రాణించిన విద్యార్థులు

పొందూరు: మండల విద్యార్థులు అత్యధికంగా మార్కులు సాధించారు. పొందూరుకు చెందిన రోహన్ విజయవాడలో చదివి 990 (ఎంపీసీ)మార్కులు, గోరింట గ్రామానికి చెందిన చింతాడ తేజస్వి 985 (బైపీసీ), పొందూరు సిస్టం కళాశాలకు చెందిన కె.హర్షవర్ధన్ 967 (ఎంపీసీ), ఐ.దేవయాని 950 (ఎంపీసీ), పి.పరిమల 937 (బైపీసీ), కె.మౌనిక 927(ఎంపీసీ) మార్కులు సాధించారు. మొదటి ఏడాదిలో కె.కేదారమణి 447(ఎంపీసీ), పి.హారిక 425(ఎంపీసీ), డి.వినీత 402(ఎంపీసీ) మార్కులు సాధించారు. లోలుగు కేజీబీవీలో ఇంటర్ మొదటి ఏడాదిలో 39 మందికి 38 మంది, ద్వితీయ సంవత్సరంలో 32 మందికి 31 మంది ఉత్తీర్ణులయ్యారు. సి.యామిని 966 మార్కులు సాధించింది. ఏపీ మోడల్ స్కూల్లో ప్రథమ ఏడాది 72 మందికి 57 మంది, ద్వితీయ సంత్సరంలో 76 మందికి 65 మంది ఉత్తీర్ణులయ్యారు.


యర్రా రోహన్ (990)


చింతాడ తేజస్వి (985)


కె.కేదారమణి (447)


పి.హారిక (425)

బూర్జ విద్యార్థుల భేష్..

బూర్జ: మండలంలోని ఓ.వి.పేట ఏపీ మోడల్ స్కూల్‌లో ప్రథమ సంవత్సరంలో 92 మందికి 63 మంది (68.48శాతం) ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ బొడ్డేపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 105 మందికి 71 మంది (67.62 శాతం) ఉత్తీర్ణులయ్యారు. కొల్లివలస డాక్టర్ బీ.ఆర్ అంబేడ్కర్ గురుకులం బాలురు విద్యాయలంలో ద్వితీయ సంవత్సరంలో 69 మందికి 67 మంది, ప్రథమ సంవత్సరంలో 72 మందికి 66 మంది పాసైనట్లు ప్రిన్సిపాల్ దువ్వాడ దేవేంద్రరావు తెలిపారు. కొల్లివలస కేజీబీవీలో ప్రథమ సంవత్సరంలో 34 మందికి 24 మంది (70.53 శాతం), ద్వితీయ సంవత్సరంలో 30 మందికి 25 మంది ఉత్తీర్ణత (83 శాతం) సాధించినట్లు ప్రిన్సిపాల్ కె.గాయత్రి తెలిపారు. బూర్జ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 58 మందికి 39 మంది (67.20 శాతం), ద్వితీయ సంవత్సరంలో 67 మందికి 55 మంది (82 శాతం) ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్, శ్రీకాకుళం జిల్లా వృత్తి విద్యా శాఖాధికారి శివ్వాల తవిటినాయుడు తెలియజేశారు.

ప్రతిభ చూపారు..

ఎల్.ఎన్.పేట:

మండలంలోని లక్ష్మీనర్సుపేట గ్రామంలో ఉన్న కేజీబీవీ, ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఇంటర్ చదువుతున్న విద్యార్థులు ప్రతిభను కనపర్చారు. కేజీబీవీలో ఎంఎల్‌టీ (మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్) గ్రూపులో మొదటి సంవత్సరంలో 35 మందికి 30 మంది, రెండో సంవత్సరంలో 36 మందికి 29 మంది ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ ఎం.వి.అంబిక తెలిపారు. రెండో సంవత్సరంలో ఎంఎల్‌టీలో పి.అనూష 956, కె.రమ్య 953 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరంలో ఎంఎల్‌టీలో ఎస్.మహి 490, ఎస్.నీలిమ 484 మార్కులు సాధించారు.


ఎస్ మహి (490)


ఎస్ నీలిమ (484)


కేజీబీవీ విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ అంబిక, సిబ్బంది

జూనియర్ కాలేజీలో...

మండలం లక్ష్మీనర్సుపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మొదటి సంవత్సరం ఇంటర్ చదువుతున్న 52 మందికి మంది, రెండో సంవత్సరంలో 48 మందికి 17 మంది విద్యార్థులు ఉత్తీర్ణుయ్యారని ప్రిన్సిపాల్ తెలిపారు. రెండో సంవత్సరం ఎంపీసీలో ఎస్.తేజవతి 959, కె.యోగేశ్వరి 922 మార్కులు, మొదటి సంవత్సరం ఎంపీసీలో ఐ.రుచిత 425, బి.సౌజన్య 423, బైపీసీలో కుమారి దాస్ 350 మార్కులు సాధించారు.

కూటమి పాలనలో మహిళలకు రక్షణ లేదు

● మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఎల్.ఎన్.పేట: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు రెడ్డి శాంతి శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి సతీమణి భారతిపై టీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించాలన్నారు. కిరణ్‌ను అరెస్ట్ చేశామని, చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ప్రకటించి.. తప్పించుకునేందుకు ఈ ప్రభుత్వం దారులు వెతుకుతుందన్నారు. అలాంటి వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి సోషల్ మీడియాలో మహిళల పట్ల అనుచిత ప్రకటనలు, వ్యాఖ్యలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి పార్టీలకు ఓటు వేయలేదనే కక్షతో మహిళలను లక్ష్యంగా చేసుకుని వేధిస్తున్నారని ఆరోపించారు. జగనన్న పాలనలో మహిళలను ఎంతగానో గౌరవించారని, నామినేటెడ్ పదవుల్లో మహిళలకు 51 శాతానికి పైగా పదవులు ఇచ్చారని గుర్తుచేశారు. మొదటి సారిగా మన రాష్ట్రంలో మహిళకు హోం మంత్రి పదవి ఇచ్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు మహిళలను గౌరవించటం నేర్చుకోవాలన్నారు.